
రేఖా & మురళీ ప్రొడక్షన్స్



శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న

తారాగణం:

★

పద్మనాభం	—	గీతాంజలి
రాజనాల	—	మాలతి
ప్రభాకరరెడ్డి	—	మీనాకుమారి
పెరుమాళ్ళు	—	ప్రమీల
ముక్కామల	—	అన్నపూర్ణమ్మ
రాజబాబు	—	అంజని
ప్రసాద్	—	రత్నకుమారి
బాలకృష్ణ	—	జ్యోతి (డాన్సర్)
రామచంద్రరావు		
గణేష్....		

★

యింకా ....

వల్లం నరసింహరావు, శేషయ్య, సురేష్‌బాబు, యన్. వి. రాజ్‌కుమార్, భీమరాజు, జి. యన్. స్వామి, మోదుకూరి సత్యం, డా॥ రమేష్, కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం చౌదరి, పి. వి. భద్రం, శ్రీకాంత్, సాంబశివరావు, టి. నారాయణ, అంజన్ కుమార్, కాశీనాథ్‌తాతా, డి. ఎ. నారాయణరావు, ఎ. యల్. నారాయణ.

—•—

అతిథి నటీనటులు :

రాజశ్రీ, హరినాథ్, శోభనబాబు, రామకృష్ణ, కృష్ణ, రఘురామయ్య, లింగమూర్తి, సత్యనారాయణ

★★

శ్రీ శ్రీ శ్రీ

మర్యాద రామన్న



కథా సంగ్రహం

మంగిడీలు ! మంగిడీలు !

అయ్యల్లారా! అమ్మల్లారా! అందరికీ మంగిడీలు! పిల్లలకూ పాపలకూ జేజేలు! మీరంతా ఎంతో అభిమానంతో నన్ను సూద్దామనీ - నా కత యిందామని వచ్చినారు.

సెబుతా యినండి—

నాపేరు 'రామన్న'. అమ్మా, అబ్బ ఎవురూ లేని ఒంటరి గాణ్ణి. ఒకరోజు నేను గొఱ్ఱెల్ని కాసుకుంటూవుంటే కొందరు దొంగనాయాళ్ళొచ్చి, నన్ను మోసంచేసి గొఱ్ఱెల్ని ఎత్తుక పోయారు. ఈ యిసయం తెలియగానే మా యజమానికి కోపం వచ్చింది. నన్ను సితకా మెతకా తన్ని యింట్లోంచి

గెంటేస్తూ "ముదనష్టపోడా! ఏడకైనా పోయి సావరా" అన్నాడు. అలాగే సద్దామని బయలుదేరినా; కానీ ఎట్టా సావాలో తెలియకపాయె, ఎవర్ని అడిగినా సెప్పరాయే. సివరికి అడవిలో ముక్కుమూసుక్కూకున్న ఓ గెడ్డపాయన కాడ కెళ్లి "ఎట్టా సావాలో సెప్పుసోమీ!" అంటు గెడ్డం పుచ్చుకుని బతిమాలినా. మొదట్లో కన్నుమని కళ్లెర్ర చేసిండు. తరువాత ఏవనుకున్నాడో ఏమోగాని, నా నాలిక మీద ఏవో అచ్చరాలు రాసిండు. దాంతస్సచెక్క! ఆ అచ్చరాల్లో ఏం మహిమ ఉండదోగానీ. మనయెవ్వారమే మారిపోయిందికదూ? 'ఇయ్యాలనుండీ నువ్వు గొప్ప తెలివైన వోడివవుతావు-యెల్లుబిడ్డా!' అని దీవించి పంపించాడా గెడ్డపాయన.

నా సామిరంగా!....తిరిగి మావూరు వచ్చినా. ఎవుడో పెద్ద పండితుండట - ఓడిపోయిన వాళ్ళందరిసేతా పల్లకీ మోయించుకొని వస్తుండాడు. సూసినా. సిక్కు సిక్కు ప్రశ్న లేసి, తికమక పెట్టేసి ఆయనగారి తిక్క కుదిర్సినా. "మా గ్రామం మరేదా కాపాటినావు-కనక యియ్యాలనుండి నీ పేరు 'మర్యాద రామన్న' అన్నారు-ఊళ్ళోవాళ్ళు" మనకి ఎక్కడ లేని పేరు వచ్చేసింది. మనదగ్గరకు ఎన్నోరకరకాల తగవులు సిత్రమైన తగవులు వచ్చేవి....తీర్చేవోణ్ణి.

ఒక ఆసామి తన కొడుకు పెళ్ళిలో ఊరేగింపుకని ఒక సాహెబుగారి దగ్గర్నుంచి ఏనుగును ఎరువు తీసుకు వెళ్ళాడు. కాని ఆయేనుగు చచ్చిపోయింది. "నాకు అ ఏనుగే కావాల" అని సాయెబుగారు మొండిపట్టు పట్టుక్కూకున్నాడు. "సచ్చిన ఏనుగును బతికించడం ఎట్టా!-" నాసామిరంగా! ఒక సిటుకా వేసి సాయెబుగారి నోరు మూయించా —

జుత్తుపన్ను, ఆటపన్ను, పాటపన్ను, సస్తేపన్ను: బ్రతికితేపన్ను, ఒకటేమిటి— యిట్టా పన్నుల మీద పన్నులేసి ప్రజల ప్రాణాల తీసేస్తుండాడు మారాజు. దానికి తోడు రాజభటులు గ్రామాలమీద పడి నానా హింసలూ పెట్టేస్తుండారు. ఈ ఆరాసకమంతా సూడగానే నాకు గొప్ప సిరైత్తుకొచ్చింది. సరా సరి మారాజు కాడకే వెళ్ళి మంచిచెడ్డలు మాట్టాడి నాలుగు సీవాట్లు పెట్టి వద్దామని నా సిట్టి (మేకపిల్ల)ని యెంటేసుకొని విశాల నగరానికి బయలుదేరా!

అడవిలో ఎల్తుంటే అక్కడకూడా ఒక సిత్రమైనతగవు పచ్చిపడింది. నలుగురు స్నేహితుల్లో - ఒకాయన బొమ్మ చెక్కిండు. రెండోఆయన ఆ బొమ్మకు బట్టలు తొడిగిండు. మూడవ ఆసామీ అలంకారం సేసిండు. నాలుగోఆయన ప్రాణం పోసిండు. నా సామిరంగ! ఆ బొమ్మ అందాల భామగా మారి పోయింది. ఆపిల్లదాన్ని పట్టుకొని "నా పెళ్ళాం అంటే నా పెళ్ళాం'' అంటూ ఆ నలుగురు ఆసాములూ కీచులాడుకుంటుం డారు. ఆళ్ళకత అంతా యిని ఆ యమ్మ ఎవరికి భార్య కావాలో యివరంగ సెప్పి పంపించేసా....

నా సామిరంగా! ఎట్టాగయితేనేం విశాలనగరంసేరినా.. అక్కడ తెలుసుకున్న కథ ఏందయ్యా అంటే- మారాజు పేరు విచిత్రసేనుడంట. ఆయనగోరు ఎంతసేపూ విసిత్రాలూ, వింతలూ వింటూ కూర్చోడవే గాని పరిపాలనసంగతి పట్టించు కోడంట. రాజుగారి బంధువులైన, మంత్రి, సేనాని, కోశాధి కారి కలసీ యీ ఆరాసకాలు అన్నీ సాగిస్తున్నారంట.

యింతలో నేనున్న సత్రం కాటికి, సేనానిగారి కుమా రుడు సుకుమారుడు వచ్చినాడు. అందరిదగ్గర ఏదివుంటే అది తీసుకుంటూ, నాసిట్టినికూడాలాక్కుపోయాడు. తప్పదియా!

నేనూరుకుంటానా. నా సిట్టిని యెదుక్కుంటూ కోటలోకే యెల్లినా. మహారాజును చూసినా! అడగవలసిన నాలుగు మాటలూ అడిగేసినా– "నీకు పాలించడం సేతకా కామోతే సిమ్మోసనం ఒగ్గెయ్. నేను ఏలి సూపిస్తా'' అని సవాల్ చేసినా. ఏవనుకున్నాడో ఏమో కొన్ని పరీక్షలు పెట్టిండు. నెగ్గినా.... దాంతో రాబందుల్లాంటి రాజబంధువులు వద్దంటున్నా వినక మనల్ని మారాజును చేసేసిండు. మూడు మాసాలపాటు పాలించి మన శక్తి యుక్తీ సూపించమన్నాడు. 'సై 'యన్నాం. విశాలపురానికి మహారాజులం అయిపోనాం.

రాజయిన మరుక్షణమే పన్నులన్నీ తీసి పారేసినా, ఒక పెద్ద నాటకంఆడి, గొప్పగొప్పోళ్ళ దగ్గరున్నా బంగారం అంతా లాగేసినా! నాణేలు రద్దుసేసినా! పెద్దా సిన్నా అనే బేధం లేకుండా చేసేసినా. దాంతో ప్రజలు మనకు బ్రహ్మరధం పట్టేసినారు.

యిది యిలావుంటే రాజు కూతురు మాధురీదేవి ఏం చేసిందో తెలుసా? నన్నోడిపించాలనుకొని దాసిలా యేసంయేసు కొని వచ్చింది. నా సామిరంగా! మనకాడ ఆ పప్పు లుడుకు తాయా? ఆపిల్ల దాని యెవ్వారం మొదట్నే కనిపెట్టేసినా. ఆ సిన్నదాని మనసు ఆకట్టేసినా– రాసరికం చేస్తుండగా కొన్ని తగవులు వచ్చినయ్. ఒక పిల్ల వల్ల వచ్చిన నష్టం అంతా ఒక భాగస్థుడిమీద రుద్దాలని చూశారు–మిగిలిన వాటాదార్లు. ఆళ్ళకు బలేగా బుద్ధిసెప్పా. యిచ్చిన గడువులో ఋణం సెల్లించలేదు కనక, పత్రంలో రాసుకున్న ప్రకారం బాకీదారు శరీరంలోంచి ఒకశేరు మాంసం కోసి తీసుకుంటాననిపట్టుబట్టాడు–శరభయ్య అనే దుర్మార్గుడు ఎవ్వరూ ఊహించని విధంగా తీర్పుసెప్పి, ఆ శరభయ్యా తిక్క కుదిర్చి ఆ బాకీదారు ప్రాణం కాపాడినా....

ఈ రకంగా ఎన్నో మంచిపనులు చేసి పేరుతెచ్చుకోవ డం రాజబంధువులకు గిట్టలా. నన్ను సంపాలని, కుట్రసేసి పెద్దపులి కాడికి పంపారు. కానీ అంతటిపులిని, పిల్లని చేసేసి కోటకే యెంట బెట్టుకొచ్చినా.... ఎవుడో సంగ్రామసింహు డంట. ఆ మహావీరుడికి యుద్ధాలు సేయడమే పనుట. మన రాజ్యం మీదికి దండెత్తి వచ్చిండు. ఆయనగారిని సల్లబరచి యుద్ధంవల్ల వచ్చే కష్టసుఖాలు నచ్చచెప్పి, ఆయనగారిచేతనే "యుద్ధం వద్దు బాబోయ్" అనిపించి పంపించినా.

ఈవిధంగా అన్నమాటప్రకారం మూడుమాసాల్లో దేశాన్ని రామరాజ్యంగా మార్చేసినా. దాంతో విచిత్రసేన మహారాజు మెచ్చుకున్నాడు. తన కూతుర్నిచ్చి పెళ్ళిచేసి శాశ్వతంగా నన్ను రాజును చేస్తానన్నాడు. కాని ఆ రాత్రికి రాత్రి రాజ బంధువులు ఏకమై మహారాజును ఎత్తుకుపోయి ఎక్కడో బం ధించేశారు. అకస్మాత్తుగా నామీదపడి, నన్ను చావగొట్టి, ఒక పాడుపడ్డబావిలో పారేశారు. సచ్చిపోయాను అనుకున్నోళ్ళి. బ్రతకడమే కాకుండా నవమి పురుషుని దయవల్ల కోరిన రూపాన్ని యిచ్చే కామరూప చింతామణినికూడా సంపాదించు కొని విశాల నగరానికి తిరిగొచ్చినా.

అక్కడా అంతా తారుమారుగా వుంది. రాకుమారినీ, రాసరికాన్నీ చేతిలో పెట్టుకొని రాజ్యాన్ని అల్లకల్లోలం చేస్తుం డారు-రాజబంధువులు. నన్ను రాజద్రోహిగా ప్రకటించారు. సుకుమారుడ్ని పెళ్ళిచేసుకోమని రాకుమారిని నిర్బంధించడం మొదలెట్టారు. వాళ్ళపీడ తప్పించుకొనేటందుకు రాకుమారి ఒక ఎత్తు వేసింది. ఎవుడైతే తన ప్రశ్నలకు సరియైన సమా ధానాలు యిస్తాడో ఆడ్నే పెళ్ళి చేసుకుంటానని ప్రకటించింది.

ముల్లును ముల్లుతోనే తీయాలని మనోహరుడు అనే

పేరుతో ఒక పండు ముసలివానిగామారి రాకుమారి ప్రశ్నలకు జవాబులు సెప్పినా. పాపం! అన్నమాటకోసం రాజ్యాన్నికూడా త్యాగంచేసేసి నన్ను పెళ్ళి చేసుకుంది రాకుమారి.

నా సామిరంగా. యిక సూడండి-నాటకం మొదలెట్టినా. కామరూప చింతామణి ప్రభావంతో రకరకాల రూపాలుధరిస్తూ రాజబంధువులను హడలగొట్టేసినా-వాళ్ళలో వాళ్ళకు తగవులు పెట్టేసి ఒకరినొకరు సంపుకునే స్థితికి తీసుకొచ్చినా - మహారాజును ఎక్కడ దాసారో కనిపెట్టినా - రాకుమారితో జరిగిన కథంతా చెప్పినా- మరునాడు నిండుసభలో రాజబంధువుల బండారం బయటపెడ్దాం అనుకున్నా-కాని నేను చేసిన ప్రయత్నం అంతా తుస్సుమని పోయింది. మణిని ఎవరోకొట్టేశారు. నా నాటకం తెలుసుకొన్న రాజబంధువులు వచ్చి- నన్ను, రాకుమారిని బంధించారు. నిండుసభలో మాయిద్దరి కళ్ళూ పొడిపించమని ఆజ్ఞాపించారు.

తరువాత ఏమయిందని అడుగుతుండారా!- ఊహూ!

మణి ఏమయిందో అది ఎట్టాగొచ్చిందో!...?
ఆ మణితో నేను ఏ....ఏ....సిత్రాలు చేశానో....
సిక్కు సిక్కు తగవులు ఎట్టా తీర్చానో....?
పెద్దపులిని ఎట్టా పట్టుకొచ్చానో....
మహారాజు పెట్టిన పరీక్షల్లో ఎట్టా నెగ్గానో...?
దేశాన్ని రామరాజ్యంగా ఎట్టా మార్చానో....?

మీరే సూడండి. మనోళ్ళనందర్నీ తీసుకొచ్చి సూపించండి. సూసి ఆనందించండి కాని నా కథలోవున్న ఎత్తులూ, గమ్మత్తులూ, తీర్పులూ, మార్పులూమాత్రం ఎవరికీ సెప్పకండి. యింటిల్లిపాది వచ్చి సూడండి.

మీ....

"శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న."

పాటలు

పాట నెం 1

రచన : వీటూరి
పాడినవారు : టి. యమ్. సౌందరరాజన్



సెబితే సానావుంది ! యింతే
ఎంతో వుంది
సెబుతా యినుకోరా!
యెంకటసామీ! ॥సెబితే॥
రావుడో ! భీవుడో-ఎవుడైనగానీ
పెళ్ళాలకోసమే-పోట్టాడినారోయ్ !
సీతమ్మోరిని యముడూ !
అరె ! లంకకు ఎత్తుకపోతే !
కర్ణుడు పిచ్చోడంట
కుంభకర్ణుని-తన్నాడంట
కిట్టయ్య శూర్పనకా ! ముక్కు సెవులు కోసేస్తే
అనుమంతుడితో సెప్పి బేరు మందంట !
ఆమైన-అనుమంతుండూ !
రావణుని- పిలకా బట్టి
దబ దబ దబ—దబ దబ మంటూ
దంచేసేడంట ! ॥సెబితే॥
కుండలో తాంబేలు కుండ మోస్తాదంట !
మడుసులకు—కొమ్ములే మొలుసుకొత్తాయంట !
ఏనుగు పెట్టిన గుడ్డూ
అరె ఎలిక మింగుతాదంట !

కోతికి పుట్టిన నక్కే
అహా ! కోటలేలుతాదంట !
సందమామ గుడిసెకే-సీవ లెగురు తాయంట
ఆకాశం సిల్లుబడీ-అగ్గికురుస్తాదంట....!
సూరేడు గొడుగును బట్టీ....
గొఱ్ఱెల్ని కాస్తాడంట....!
బిల బిల బిల బిల బిల మంటూ
దౌడేస్తాయంట.... ॥సెబతే॥

పద్యం నెం 1
పద్యం రచన : వీటూరి
పాడినవారు : రఘురామయ్య



శ్రీకరుడు హరుడు
శ్రితజన వరదుడు
కరుణతో నిను సదా
- గాచుగాక
అజ్ఞాన తిమిరాన అల్లాడు
హృదయాన
విజ్ఞాన జ్యోతులే వెలుగుగాక
వనజాసనుని రాణి-వాగ్దేవి శారద
నిరతమ్ము నీ నోట-నిలచుగాక
సది సద్వివేకమ్ము, చాతుర్య విభవమ్ము
అనయమ్ము నీ సొమ్ములౌనుగాక
వేల్పులకైన నీ మాట వేదమగుచు
తరతరాలుగ నీ కీర్తి వరలుగాక
మాన్యతను బొంది-మహిని రామన్న గాధ
అమర కావ్యముగా నిల్చి-యలరు గాక

పద్యం నెం : 2

రచన వీటూరి — పాడినవారు : మాధవపెద్ది

ఉ॥ భోగిని యోగిచేయు, సురభోగములన్ చవిచూపి ఒట్టి, బై
రాగిని రాజు చేయు, పెనురాతిని నాతిగ, నాతి కోతిగన్
వేగమె మార్చివేయు, తలక్రిందలగ కొండలనెక్కజేయు, బల్
సాగరమీద జేయుకడు చల్లగ అగ్నిని మ్రింగ జేయు, ఆ
యోగము డేమిటో తెలుపరోరి! వివే కవిహీన! దుర్గుణా !!

పద్యం నెం : 3

రచన : వీటూరి — పాడినవారు : పిఠాపురం

ఛట్టున ఛట్టు ఛట్టుమని-సాగిలి కోయుగ పుట్టెనంట ఆ
కుట్టికి గూనిగుంట-అది! కూడుకు నీరుకు కోరదంట ఆ
బుట్టకు రంగు రంగులట-భోగుల తోడనె స్నేహమంట ఆ
వెట్టిది పెళ్ళియంటె సరి-వేడుకతో చనునంట-అపితే
గుట్టున-కిర్రు కిర్రుమను-గూబతల్చిన తుర్రు తుర్రనున్

పాట నెం : 2

రచన : వీటూరి

పాడినవారు :
పి. సుశీల, బాలసుబ్రహ్మణ్యం.
పి. బి. శ్రీనివాస్, రఘురామయ్య



ఆమె : ఓ— ఏమి ఈ వింత
మోహం!
అహో! ఏమి కలవరము? ఏమి కలకలము? ఏమి
ఈ ప్రణయ దాహం.... ॥ఓ ఏమి॥
పలికెను నియనాలు! పరవశగానాలు
సుదలే చిందేను మధురాధరాలు
ఉరకలు వేసెను! అంతరంగమున నవలపు దొంతరలు ॥ఓ ఏమి॥

1 అతడు: రావే! కావ్యసుమబాలా! జవరాల! ప్రియురాలా!
నవభావ రాగమాలా !
ఊహకు అందని నీ అందం
కని-ఊగిపోయెనే-నాడెందం !
మానసమేలే-దేవివి నీవే
నీ దయ నాపై-రానీవే__ ॥ఓ ఏమి॥

2 అతడు: జగమున-కనరాని-సుందర నారి !
వగలే-రగిలే-నిన్నే కోరి
అలవై-ఆడవె-నాట్యమయూరీ !
వలపులు చిలికించు-నయనచకోరి
నీ పరువాలే-నాకు వరాలే
రావే-రావే-ఓ వయారీ !- ॥ఓ ఏమి॥

3 అతడు: నా హృది పయనించు-శృంగార రథమా !
నన్నే కరుణించు-అందాల భామా !

4 అతడు: తరగని సరసాల-సురశాల నీవే
తపమూ-జపమూ సకలము నీవే
నీ సరి-జతగాడనే-నే__
నీ సరి-జతగాడనే-నే__ ॥ఓ ఏమి॥

పద్యం నెం : 4
రచన వీటూరి
పాడినవారు; పిఠాపురం నాగేశ్వరరావు

ఆకారమిచ్చిన -
అశిల్పి సూరన్న
తలపగ ఈమెకు -
తండ్రి యగును!



నగలు నాణాలతో-సొగసులే దిద్దిన
పిన్నయ్య ఈమెకు-అన్నయగును!
పలుకని బొమ్మకు-ప్రాణాలుపోసిన
ధర్మన్న ఈమెకు-దైవమగును!
జలతారు సీరనే-సక్కగా కట్టిన
పట్టన్న యీమెకు-భర్తయగును
ఎట్టాగంటే ?

తే॥ గీ॥ మానమును గాచు మగవాడె-మగడు స్త్రీకి
కనక-యికమీరు పోట్లాడు-కొనక, రండి
వీరినిద్దర్ని కలిపి దీవించి పొండి
పిల్ల పాపల గోలతో యిల్లునిండి
నల్ల గుండంది వెయ్యేళ్ళు సక్కగాను.

పాట నెం: 3
రచన: వీటూరి
పాడినవారు యస్. జానకి

ఓహో! అందాలచిలకుంది!
అందర్ని-రమ్మంది-!
కులికీ-పలికింది!
తళుకే-చూపింది-!
ఆ కన్నుల్లో-మత్తైన-
మధువుంది-॥అందాల॥
బల్ సొగసుంది!
బిగువూపొగరుంది!



యిది వయసులోన-చిన్నదైనా-మన్నికైనది-!
పలువన్నెలందు-చిన్నెలందు-ఎన్నికైనది-!
ఊపులో వున్నది!
ఊగిపోతున్నది-!

చిటికెలో-స్వర్గమే-హోయ్ !
చూపుతానన్నది-! ||అందాల||
ఈ సరసాలు !
అయ్యయ్యో ! యికచాలు
ఈ విరహాలింటే-మోజేలేదు-వరహాలన్నదీ-!
ఆ కాసులుంటే-దేవుడైనా—దాసుడన్నదీ-!
మనిషిదేమున్నదీ-?
ధనముతో వున్నది-!
నాణెమె చూపితే-హోయ్ !
నవ్వుతానన్నది-! ||అందాల||

పాట నెం : 4
రచన : వీటూరి
పాడినవారు : పి. సుశీల. పిఠాపురం



మాధురి: మంగిడీలు- మంగిడీలు ఓపూలభామా!
సిన్నారి సలకమ -
సిరునవ్వుల సిట్టెమ్మ
కురిపించు నీ ప్రేమ
ఝుం , ఝుం, ఝుం

రామన్న : మంగిడీలు-మంగిడీలు-ఓ తేటి రాజా !
తెలిసిందా-నీ ఆట-చాలించు నీ పాట-
రాకోయి వావెంట-ఘుం, ఘుం, ఘుం
రామన్న : సక్కగా-పొంగి-పొంగి-పూశావు
మాధురి : అందుకా-తొంగి-తొంగి-చూస్తావు

రామన్న : మోహాలే దాసలేవు
యిరహాంతో ఏగలేవు
యికమీద-వన్నిడిసి పోలేవు

మాధురి : రెమ్మల్లో ఒదిగిపోతా
చుక్కల్లో చేరిపోతా
నీ కంట-పడకుండ,పారిపోతా

రామన్న : గాలిలా-వస్తాను-గాలించి చూస్తాను
పైటలా నిను సుట్టుకుంటాను ॥మంగి॥

మాధురి : సూటిగా చూడకోయి వేడుకుంటా

రామన్న : పల్లగా గుండెలోన దాసుకుంటా

మాధురి : వసివాడని చిన్నదాన
జిగివీడని వన్నెదాన
నిను నమ్మి వచ్చాను-నీదాన్నా


రామన్న : నా రాణిగ సేసుకుంటా
ప్రాణంగా సూసుకుంటా
కసుగందీ పోకుండ-కాసుకుంటా

మాధురి : నా కళ్ళలో నిన్ను వెలిగించుకుంటాను
వేయిరేకుల విరిసి-కొలుచు కుంటాను

॥మంగిడీలు॥

పాట నెం : 5
రచన : వీటూరి

పాడినవారు : పి. సుశీల & జేసుదాస



రామన్న : వెన్నెల ఉందీ
వేడిమి ఉందీ

మరులు రేగెను నాలోనా-
మోహమాయెను నీపైనా
సిగ్గు లీవేళ ఏలా?
చేరరావేల బాల? ॥వెన్నెల॥

మాధురి : అల్లరి వాడా-
చల్లని రేడా
కన్నెమనసే కావాలా?
నాకు నేనై రావాలా?
కనులు కలిసెను కాదా-
చేర లాలించ రాదా- ॥వెన్నెల॥

రామన్న : నీ చెక్కిలి అద్దంలోనా
నిగనిగలే చూసుకోనా

మాధురి : నీ కౌగిలి లోగిలిలోనా
నే దాగి పోనా?

రామన్న : అంతటిలో ఆగేనా?

మాధురి : అన్నిటికీ చోరవేనా?
ఆ రోజు రావాలి-నీదానగానా? ॥వెన్నెల॥

మాధురి : నీ చూపుల దారులలోనా
విరబూసే పువ్వునుగానా

రామన్న : నీ మువ్వల నవ్వులు వింటూ
నే మురిసిపోనా-

మాధురి : జీవితమే పండేనా-

రామన్న : ఆనందం నిండేనా?
మధుగీతి-పలికేను-మోహాలవీణ- ॥వెన్నెల॥

పద్యం నెం 5
రచన ; పీటూరి

పాడినవారు ; పి. సుశీల &
బాలసుబ్రమణ్యం



మాధురి : విశ్వమ్మకంటెను
విపులమైనది ఏది?
రామన్న : దరిలేని-సిరిలేని
- తల్లి ప్రేమ
మాధురి : కడలి కంటెను-
లోతుకలిగినదదియేది?

రామన్న : కనరాని - కనలేని - కాంతిమనసు!
మాధురి : ప్రాణాలతో నుంచి - పరిమార్చునది యేది?
రామన్న : సెగలేని - పొగరాని - తగని చింత!
మాధురి : నరకమ్ములో కూడ నవ్వించునది యేది?
రామన్న : అరుదైన వెలలేని ఆత్మతృప్తి!
మాధురి : ధరణి కీర్తికి మూలము?
రామన్న : త్యాగమొకటె!
మాధురి : స్వర్గమును చేర్చు మార్గము?
రామన్న : సత్యమొకటె

మాధురి : నిలచు గర్వము
రామన్న : తన్నుతా తెలియు వరకె

మాధురి : యిన్ని ప్రశ్నలు
రామన్న : నీదు ప్రాణేశు కొరకె

పాట నెం : 6
రచన ; వీటూరి
పాడినవారు ; పి. సుశీల



నీవే_నీవె నాదైవము
నీవే_నీవెనాభాగ్యము
నా మనసే_నీవశము
నీ మనసే_నా మంది
రము ॥నీవే_నీవె॥
సుదతీ_సుమతీ
పతి రోగియని ఎడనాడినదా?
తెలిసీ_తులసీ
కడుక్రూరుని నాధుని వీడినదా!
తగునా! స్వామీ!
నను సోధించేవు యిది మరియాదా!
నాలో నిండిన అణువణువే
నీ పేరే పాడినది వినరాదా!
మనసారా నన్ను దయ గనరాదా! ॥నీవె॥
పరమై _ దొరికే
కడు పావనమౌ నీ చరణాలు
వెలుగే నిలిపి
నను పాలించే_మధుకిరణాలు!
విరులే_కురిసీ
నిను పూజించేను నా నయనాలు
కోరను_సిరులూ సంపదలు!
నీ నవ్వే చాలు అది పదివేలు
నా సౌభాగ్యానికే దీవెనలు! ॥నీవె॥

సాంకేతిక వర్గం :

కథ, మాటలు, పాటలు : వీటూరి
ఛాయాగ్రహణం : **జె. సత్యనారాయణ**
కళ : బి. యన్. కృష్ణ
కూర్పు : యం. యస్. యన్. మూర్తి
నృత్యం : పసుమర్తి, చిన్ని & సంపత్
కె. యస్. రెడ్డి, వేణుగోపాల్
స్టిల్స్ : డి. రాధాకృష్ణమూర్తి (మాతాస్టూడియోస్)
అలంకరణ : వీర్రాజు, భద్రయ్య, పి. వి. కృష్ణారావు
దుస్తులు : వి. యస్. గాంధి
పబ్లిసిటీ : రాజేంద్రకుమార్, బి. ఏ.,
(స్టూడియో రూప్‌కళా)
స్టుడియోస్ : ప్రసాద్ & గోల్డెన్
ప్రొడక్షన్ ఆర్గనైజర్ జి. వి. రామచంద్రరావు
ప్రొడక్షన్ మేనేజర్ : యస్. వి. రాజకుమార్
అసోసియేట్ డైరెక్టర్ : కె. అప్పలాచార్య,
అసిస్టెంటు డైరెక్టర్స్ : బి. సురేష్‌బాబు, బి యస్.సి
& పి లక్ష్మినారాయణ
అసిస్టెంట్ ఎడిటర్ : ఆర్. సురేంద్రనాథరెడ్డి
అసిస్టెంట్ ఆర్టు డైరెక్టర్ : అనంతరామ్

★

నేపథ్యం :

పి. బి. శ్రీనివాస్, బాలసుబ్రహ్మణ్యం (నూతన గాయకుడు), మాధవపెద్ది
పిఠాపురం, రఘురామయ్య, జేసుదాసు, టి. యమ్. సౌందర్‌రాజన్,
పి. సుశీల, యస్. జానకి



శ్రీ శ్రీ శ్రీ
మర్యాద రామన్న